## కేతకి ఆలయానికి రూ.1లక్ష 60వేల విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**ఝరాసంగం, నవంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమే శ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు 1లక్షల 60వేల రూపాయలను విరాళంగా అందచేశారు. హైద్రాబాద్ లోని సిటిజన్ ధవాఖానాలో డైరెక్టర్లుగా ఉన్న ప్రవీణ్, సుమన్‌లు శనివారం ఆలయానికి చేరుకుని ఆల యంలో జంగమ స్వాములు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రవీణ్, సుమన్‌లు ఆలయ కార్యా లయంలో జూనియర్ అసిస్టెంట్ శివకుమార్‌కు 1లక్ష 60వేల నగదును అందించారు. ఆలయాభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్దంగా ఉంటామని భక్తులు ప్రవీణ్, సుమన్‌లు పేర్కొన్నారు. తెలంగాణ వికలాంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయికోటి నర్సిములు, సిటిజన్ ఆస్పత్రి డిప్యూటీ మేనేజర్ రమేశ్ తదితరులు ఉన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అపలేరు

**సీపీఐ జిల్లా కార్యదర్శి : మంద పవన్**

**సిద్దిపేట రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త:** అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అపలేరని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని ప్రైవేటీకరణ వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి మోడీ వచ్చిన నేపథ్యంలో మోడీ గో బ్యాక్ అంటూ వ్యతిరేకిస్తూ సీపీఐ నాయకులను ఎక్కడికి అక్కడే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసి అడ్డుకోవడం సరికాదని హెచ్చరించారు. శనివారం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చడం లేదన్నారు. రాష్ట్రానికి రావాల్సి న నిధుల్లో బిజెపి సర్కారు కోత విధిస్తూ తీరని అన్యాయం చేస్తుందన్నారు. విభజన సమయంలో కాజీపేట రైల్వే కోచ్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీలు, గిరిజన యూనివర్శిటీ ఇస్తామని ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. కేంద్ర సర్కారు కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాస్తుందన్నారు. దేశంలో తీసుకవచ్చిన కొత్త నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు.



సాకి చెరువుకట్టపై మహారాణా ప్రతాప్ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## సాకి చెరువు కట్టపై మహారాణా ప్రతాప్ విగ్రహం

**పటాన్‌చెరువు, నవంబరు 12, ప్రభాతవార్త:** సాకి చెరువు కట్టపై చాకలి ఐలమ్మ విగ్రహం పక్కలో మహారాణా ప్రతాప్ విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి రాజ్‌పుత్‌ల వినతి మేరకు నిర్ణయం తీసుకున్నారు. శనివారం రాజ్‌పుత్ (బొందిలి) ప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే సాకిచెరువు కట్టపై విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ శ్మశాన వాటిక ఫంక్షన్ హాల్‌ల నిర్మాణం కోసం రాజ్‌పుత్‌లు వినతి చేశా రని, పనుల కల్పనకు హామి చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో బొందిలి క్షత్రియ రాజపుత్ సంఘం సభ్యులు రాజన్‌సింగ్, ప్రతాప్‌సింగ్, మనోహర్ సింగ్, యశ్వంత్‌సింగ్, జైవీర్‌సింగ్, రాజేందర్‌సింగ్, నర్సింగ్ సింగ్,నరేష్ సింగ్, ప్రభుసింగ్, రామ్‌సింగ్, ప్రేమ్‌సింగ్, గోవింద్ సింగ్, శ్రీకాంత్‌సింగ్, ప్రతినిధులు, స్థానిక కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## విశాఖ కర్మాగారం మూసివేతకు యాజమాన్యం నిర్ణయం

**-29 మంది కార్మికులకు పరిహారం అందించేందుకు హామి పత్రం**



విశాఖ కార్మికులకు రూ.15లక్షలు అందింజేందుకు ఎమ్మెల్యేలకు పత్రాన్ని అందజేస్తున్న కార్మిక యాజమాన్యం

**పటాన్‌చెరువు, నవంబరు 12, ప్రభాతవార్త:** పటాన్‌చెరువు పారిశ్రామిక వాడ లోని విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కర్మాగారిన్ని మూసి వేసేందుకు కర్మాగార యాజమాన్యం నిర్ణయం తీసుకోగా కార్మికులకు 15లక్షల చొప్పున పరిహారం అందించేందుకు యాజమాన్యం పటాన్‌చెరువు శాసనక సభ్యులకు ఒప్పంద పత్రాన్ని అందచేశారు. పరిశ్రమను మూసివేసేందుకు నిర్ణయం తీసుకోగా పరిహారం కోసం కార్మికులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ కార్మాగారం బాధ్యులతో క్యాంప్ కార్యాలయంలో సమావేశమై కార్మికుడికి 15లక్షల రూపాయలు అందించేందుకు యాజమాన్యాన్ని ఒప్పించి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి ఒప్పంద పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కర్మాగారం అభివృద్ధికి గత 37 సంవత్సరాలుగా కృషి చేసిన తమకు మెరుగైన పరిహారం అందేలా సహకరించిన ఎమ్మెల్యే, కార్మిక నాయకులు యాదగిరి యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు నవనీత్ రావు, సత్యం, భాస్కర్, కార్మికులు భూపాల్‌రెడ్డి, పాండు, ప్రభు, కిష్టయ్య, రామచంద్రయ్య, యూసుఫ్, కమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి

**గజ్వేల్, నవంబర్ 12 (ప్రభాతవార్త):** బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేట్ కార్పోరేషన్లకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రవి మాట్లాడుతూ నూతన విద్యావిధానం 2020ని ప్రవేశపెట్టిందని, ఈ విద్యావిధానంలో పూర్తిగా దేశాన్ని పేద విద్యార్థులను విద్యా రంగానికి దూరం చేసేవిధంగా విధానాలను రూపొందించిందన్నారు. విద్యావిధానం వల్ల దేశంలో ఉన్నటువంటి ఉన్నత చదువులను చదివే విద్యార్థులు చదువులకు స్వస్తి చెప్పాలే తప్ప చదవడానికి వీలులేకుండా ఉందన్నారు. వెంటనే విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్, డివిజన్ అధ్యక్షుడు శేఖర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రలో పాల్గొన్న అనిల్‌రెడ్డి

**వర్గల్, నవంబర్ 12 (ప్రభాతవార్త):** వర్గల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌రెడ్డి భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిలతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్రకు పార్టీలకు అతీతంగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, భారత్ జోడో యాత్రను ఏ శక్తి ఆపలేదని అనిల్‌రెడ్డి పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి భారత్ జోడో యాత్రలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.



రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలతో కలిసి పాదయాత్ర చేస్తున్న అనిల్‌రెడ్డి



జాతీయ రహదారిపై ప్రధాని మోదికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

# పిఎం మోదీ పర్యటనపై నిరసనల హోరు

**- పర్యటన వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ నిరసన**
**- నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి**

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్12 ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద నల్ల బ్యాడ్జిలతో ప్లకార్డులు పట్టుకొని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మోడీ పర్యటన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించలేకపోయారన్నారు. కరోనా కాలంలో విద్యార్థులు చదవ కుండా డిజిటల్ విదానయ విధానం తెచ్చారని, నూతన విద్యా విధానం వల్ల రాబోయే కాలంలో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్రం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన మోడీ పర్యటనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, గో బ్యాక్ మోడీ అంటూ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ కుమార్, శివ, విష్ణు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక వ్యతిరేకి ప్రధాని మోదీ

**పటాన్‌చెరువు, నవంబరు 12, ప్రభాతవార్త:** కార్మికులను బానిసలుగా మార్చే విధానాలను అమలు చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోది కార్మికులకు వ్యతిరేకంగా మారారని సిఐటియు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన మంత్రి తెలంగాణ పర్యటనను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి నాయిని నరసింహారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోది ప్రధాన మంత్రి పదవి అలంకరించాక కార్మికుల కష్టాలు ప్రారంభం అయ్యాయన్నారు. కార్మిక చట్టాలను మార్చి కార్మికులు బానిసలుగా మారేలా లేబర్ కోడ్స్‌ని తేవడం ఏమిటని ప్రశ్నించారు. భారత దేశ సంపదను పెట్టుబడి దారులకు అప్పనంగా అందచేస్తున్న మోది దేశ ప్రజలకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, నాయకులు వాజిద్ అలీ, నాగేశ్వరరావు,జయకుమార్, సత్తిబాబు, విష్ణు, ఆయా పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

### నిర్భంధాలకు గురిచేస్తే నిప్పురవ్వలమై ఎగసి పడతాం

**హుస్నాబాద్,నవంబరు 12,ప్రభాతవార్త**

శాంతియుతంగా నిరసన తెలుపున్న తమను నిర్బంధాలకు గురి చేస్తే నిప్పురవ్వలమై ఎగసి పడతామని టిఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డి,సిపిఐ సమితి సభ్యులు గడిపె మల్లేష్‌లు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.శనివారం రోజున భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పెద్దపల్లి జిల్లా రామగుండం పర్యటనకు వ్యతిరేఖంగా టిఆర్ఎస్,సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో గోబ్యాక్ మోడీ నినాదంతో నిరసన తెలుపుతున్న తరనంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసేందుకు వచ్చిన నేపద్యంలో సిపిఐ,టిఆర్ఎస్ నాయకులకు పోలీసులకు మద్య తోపులాటతో హుస్నాబాద్‌లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.అనంతరం పోలీసులు మల్లేష్‌ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో పార్టీల నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై బైటాయించి కేంద్రప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.అనంతరం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అందించి వారి చేతుల్లో కీలు బొమ్మల్లా మారారని మండిపడ్డారు.అనంతరం అరెస్టయిన మల్లేష్ మాట్లాడుతూ దేశంలో సమస్యలను పెంచి పోశిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కమూనిస్టు పార్టీపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తోక పార్టీ అని సంబోదించడం సిగ్గు చేటని మల్లేష్ మండిపడ్డారు.ఆనాడు రావణ లంకను దహనం చేసి ంది ఒక తోకే అనే విషయాన్ని ఆయన మర్చిపోయుంటారని ఎద్దేవా చేశారు.తాను అనుకునే తోక పార్టీనే బిజెపి పార్టీ మునుగోడు ఉప ఎన్నికల్లో కులం,మత విద్వేషాలు ప్రజా వ్యతరేఖ విధానాలకు అడ్డుకట్ట వేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్,కౌన్సిలర్లు కొంకటి నళినిరవి,బోజు రమాదేవి రవిందర్‌తో పాటు నాయకులు మార్క అనిల్,కొమురయ్య,రాజిరెడ్డి,సంజీవరెడ్డి.పద్మ ,విజయ, మమత,శోభ,నిర్మల,మల్లారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



గడిపె మల్లేష్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు



మంజీరా నదిలోకి నీరు వెళ్లేందుకు రిటర్నింగ్ వాల్‌న లేకుండా కాల్వలు తీసిన దృశ్యం



మురుగునీటి కాల్వ నిర్మాణం చేసి ఉన్న సంపు కోసం గుంత తీసిన దృశ్యం

# పవిత్రత పట్టదంట-ధనార్జనే ధ్యేయమంట

**-మురుగనీరు నదిలోకి వెళ్లేలా సన్నహాలు**
**-పవిత పుణ్యస్నానాలు అపవిత్రం అయ్యే వైనం**

**పాపన్నపేట, నవంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఓ వైపు ఆలయాలకు కోట్లాది రూపాయలు కేటాయిస్తూ అభివృద్ధి బాట పట్టిస్తుంటే అధికారులు, నాయకులు ధనార్జనే ధ్యేయంగా నూతన పథకాలు చేపడుతూ కాంట్రాక్టులు దక్కించుకుని ఆలయాల పవిత్రతను దెబ్బతీస్తూ సభ్య సమాజం తల దించుకునేలా వ్యవహరిస్తున్న సంఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...భక్తుల కోరికలు తీరుస్తూ భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత దర్శనానికి రాష్ట్ర ప్రజలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుంచి భక్తులు వస్తూ ఉంటారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఆలయ పరిసరాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మురుగు నీరు వెళ్లేందుకు డ్రైనేజి వ్యవస్థను శాశ్వత పరిష్కారం కోసం ఆలయ పాలక మండలి తీర్మానించిన పనులను చేసేందుకు పాలక మండలి నాయకుడు ముందుకు వచ్చి ప్రణాళిక లేకుండా కాల్వలను త్రవ్వి మురుగునీరు మంజీరా నది పాయలో కలిసేలా సంపులు ఏర్పాటు చేసి పనులను త్వరిత గతిన పూర్తి చేస్తున్నాడు. ఆలయ పరిసరాల్లోని హరిత రెస్టారెంట్ పక్కన చేపడుతున్న పనులతో పవిత్ర మంజీరా నీరు అపవిత్రం అయ్యే ప్రమాదం దాపురించి ఉంది.

### సంపాదనే ధ్యేయంగా నిర్మాణాలు

సంపాదనే ధ్యేయంగా నిర్మాణాలు చేపట్టేందుకు పాలక మండలి తీర్మానాలు చేసినా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అనుమతులు పొందకుండా, ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించి పనులు మంజూరి లభించకున్నా పనులను యుద్ద ప్రాతిపదికన చేయడం పట్ల భక్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. పనులు ఆశాజనకంగా కొనసాగకున్నా అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పుణ్య నీరు అపవిత్రం కాకుండా చూడాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

### మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**ములుగు, నవంబర్ 12 (ప్రభాతవార్త):** ఆస్తుల విషయంలో గొడవపడి మనస్థాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు మండలం తానేదార్‌పల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తానేదార్‌పల్లి గ్రామం (ఆర్అండ్ఆర్) కాలనీకి చెందిన ఏంబరి శివయ్య(45)కు గజ్వేల్ మండలం అక్కారంలో ఎకరా 20 గుంటల భూమి ఉన్నది. ఈ భూమి విషయంలో మండలకేంద్రమైన మనోహరాబాద్‌కు చెందిన శివయ్య సడ్డకుడైన నిమ్మల ఆగయ్యకు ఈ స్థలం విషయంలో గొడవలు జరిగాయి. భూమి విషయమై ఇంతకు ముందు గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుకున్నప్పటికీ ఆ భూమి రెవెన్యూ రికార్డుల్లో శివయ్య పేరుమీద నమోదు కాకపోవడంతో మనస్థాపానికి గురై గతనెల 27న ఉదయం 11 గంటలకు గొర్ల కొట్టంలోకి వెళ్ళివస్తానని చెప్పి అక్కడే పురుగులమందు సేవించాడు. ఇది గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో సమీపంలో గల ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా 17 రోజులుగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందాడు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



ఆయిల్‌ఫామ్ పంటను పరిశీలిస్తున్న టిఎస్ ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి

## ఆయిల్‌ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు

**-అదనపు ఆదాయం కోసం అంతర పంటల సాగు**
**-టిఎస్ ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి**

**జగదేవ్‌పూర్, నవంబర్ 12 (ప్రభాతవార్త):** రైతులు ఆయిల్‌ఫామ్ పంటల సాగుతో అధిక లాభాలు గడించవచ్చని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీ ణ్‌రెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామం లో శనివారం స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ సహకారంతో రైతులకు ఆయిల్‌ఫామ్ పంట సాగు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ మొక్క నాటిన నుండి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలు సాగు చేసుకోవచ్చని, నాలుగు సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వరకు ఆయిల్‌ఫామ్ పంట ఏడాది పొడవునా ఆదాయం వస్తుందని, ఒక ఎకరం ఆయిల్‌ఫామ్ సాగుతో సుమారు లక్ష రూపాయల నికర ఆదాయం రైతులు పొందవచ్చని సూచించారు. ఆయిల్‌ఫామ్ పంట సాగుకు రైతులకు మొక్కలు రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై ఇవ్వడమే కాకుండా డ్రిప్ పరికరాలు రాయితీపై అందించి పంట సాగు ప్రోత్సాహం కింద సంవత్సరానికి రూ. 4,200 అందిస్తుందన్నారు. ఆయిల్‌ఫామ్ పంట సాగుతో కూలీల, యాజమాన్యం ఖర్చు తగ్గి ఆదాయం ఎక్కువగా పొందవచ్చని, అందువల్ల ఎక్కువ మొత్తంలో రైతులు ఆయిల్‌ఫామ్ పంట సాగుకు మొగ్గు చూపాలని కోరారు. తదనంతరం గ్రామంలో ఆయిల్‌ఫామ్ పంట సాగు చేస్తున్న గడ్డం మధు పంటను గ్రామ రైతులతో కలిసి పరిశీలించి రైతుకు సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు గ్రామ రైతులకు పంట సాగు విధానం గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వసంతరావు, గ్రామ ఉపసర్పంచ్ సయ్యద్ అజాం, వ్యవసాయ విస్తరణాధికారి కృష్ణమూర్తి, టిఎస్ ఆయిల్‌ఫెడ్ మండల ఫీల్డ్ అధికారి విజయ్, రైతులు బాల కృష్ణారెడ్డి, వరిమడ్ల ఉప్పలయ్య, అయిలయ్య, విఆర్ఏలు బరిగె కనకయ్య, గడ్డం రాజు, కారోబార్ రామచంద్రం, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## శివ శివా.. కేతకిలో సిబ్బంది కొరత తీర్చవా!

**-డిప్యూటేషన్‌తో నెట్టుకు వస్తున్న వైనం**
**-ఆలయానికి వచ్చే భక్తులకు తప్పని తిప్పలు**

**ఝరాసంగం, నవంబరు 12, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా భక్తులచే పూజలందుకుంటున్న మండల కేంద్రంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో సిబ్బంది కొరతతో భక్తులు నిత్యం సమస్యలతో సతమత మవతున్న దయనీయ దుస్థితిదాపురించింది. ఆలయానికి రెగ్యూలర్ ఇఒ లేకపోవడంతో పాటు సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లను డిప్యూటేషన్‌పై కొనసాగిస్తూన్నారని భక్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి తెలంగాణ జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివస్తూ ఉంటారు. ఆలయానికి రెగ్యూలర్ ఇఒ, జూనియర్, సీనియర్ అసిస్టెంట్‌లు లేకపోవడంతో దర్శనానికి వచ్చే భక్తులకు పాట్లు తప్పడం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయానికి రెగ్యూలర్ అధికారులను నియమించడంతో సంబంధిత అధికారులు విఫలం కావడం పట్ల భక్తులు ఆగ్రహానికి లోనవుతున్నారు. ఆలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన అధికారిని బదిలీ చేసిన అధికారులు ఆ స్థానంలో మరోవ్యక్తిని నియమించకపోవడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టును అధికారులు భర్తీ చేయడంతో కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు స్పందించి ఆలయానికి రెగ్యూలర్ అధికారులను నియమించేలా సూచించాలని భక్తులు పరమశివుడిని కోరుకుంటున్నారు.

## ప్రధాని మోడీకి రైతులు అంటే గౌరవం

**బిజెపి జిల్లా అధ్యక్షులు : శ్రీకాంత్‌రెడ్డి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** భారత ప్రధాని నరేంద్ర మోడీకి రైతులు అంటే ఎంతో గౌరవం అని రైతును రాజు చేయాలన్న లక్ష్యంతో కేంద్రంలోని మోడీ ప్రభుత ్వం పని చేస్తుందని జిల్లా బిజెపి అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శివానుభవ గార్డెన్‌లో శనివారం రైతే రాజు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఎరువుల కర్మగారాన్ని జాతికి అంకితం చేసిన అనంతరం మోడీ ప్రసంగాన్ని స్ర్కీన్‌పై అయన పార్టీ శ్రేణులతో కలిసి వీక్షించారు. అనంతరం అయన మాట్లాడుతూ రైతులకు మేలు చేసే అనేక కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రామగుండంలో రూ.6500 కోట్ల వ్యయంతో పునర్ నిర్మాణం చేసిన ఎరువుల కర్మాగారం జాతికి అంకితం చేయడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. కేంద్రంలో బిజెపి సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తుందన్నారు. గతంలో యూరియా కోసం రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అవేదన వ్యక్తం చేశారు. సీఎం కెసిఆర్ రైతులకు ఉచితంగా ఎరువులు పంపిణీ చేస్తామని చెప్పిన మాటలు ఎక్కడపోయాయని ప్రశ్నించారు. టిఆర్ఎస్ సర్కారు రైతులు, ప్రజలు ఒరగబెట్టిందే మిలేదన్నారు. కేంద్ర ప్రభుత ్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణుల కు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రామచం ద్రరావు, విద్యాసాగర్, ఉడత మల్లేశం యాదవ్, జనార్దన్, శ్రీనివాస్ యాదవ్, శివకుమార్, తొడుపునూరి వెంకటేశం, దినేష్, వెంకన్న, సత్యనారాయణ, పద్మ, ఇంద్రాణి పాల్గొన్నారు.



మోడీ ప్రసంగాన్ని స్ర్కీన్‌పై తిలకిస్తున్న బిజెపి శ్రేణులు

## ఆర్‌ఎఫ్‌సిఎల్ జాతికి అంకితం చేసిన మోడీ

**-ప్రజ్ఞా గార్డెన్‌లో ప్రధాని ప్రసంగాన్ని వీక్షించిన బిజెపి నాయకులు**



ప్రధాని మోడి ప్రసంగాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు, రైతులు

**గజ్వేల్, నవంబర్ 12 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం దక్షిణాది ప్రాంతంలో రూ.6120 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీని, వెయ్యి కోట్ల భద్రాచలం రోడ్డు, సత్తుపల్లి రైలు మార్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో 9,500 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో శనివారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞా గార్డెన్‌లో ఏర్పాటుచేసిన డిజిటల్ స్క్రీన్ తెరపై నరేంద్రమోడి ప్రసంగాన్ని వీక్షించారు. రైతులు, బిజెపి నాయకులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యెల్లు రాంరెడ్డి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్, రాష్ట్ర నాయకులు ధరం గురువారెడ్డి, నందన్‌గౌడ్, బుర్గు సురేష్, నలగామ శ్రీనివాస్, పేర్ల శ్రీనివాస్, కుడిక్యాల రాములు, ఉప్పల మధుసూదన్, మనోహర్‌యాదవ్, ఎల్కంటి సురేష్, బండారు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నూతన కార్యవర్గం ఎన్నిక



నియామక పత్రాలు అందిస్తున్న మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

**హుస్నాబాద్,నవంబరు12,ప్రభాతవార్త**

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో శనివారం రోజున మాల మహానాడు హుస్నాబాద్ పట్టణ,మండల,ఉద్యోగ సంఘ కమిటీల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.హుస్నాబాద్ పట్టణ అధ్యక్షునిగా సావు అక్షయ్‌కుమార్,ఉపాధ్యక్షునిగా సావుల రమేష్‌బాబు, మండల అధ్యక్షునిగా పబ్బతి సతీష్,మండల ప్రధాన కార్యదర్శిగా సావుల శ్రీనివాస్,ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షునిగా మేకల బాబురావు, మండల అధ్యక్షునిగా తుమ్మ రమేష్,మీడియా సెల్ అధ్యక్షునిగా సావుల వేణుకుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకుని ఎన్నికైన కార్యవర్గానికి నియామక పత్రాలను సంఘం జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఐలేష్‌కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్నె శ్రీధర్‌తో పాటు సంఘం దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి నాగరాజు, హుస్నాబాద్ రెండొ వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవి రవిందర్,అడ్వకేట్ సావుల రాజమౌళి,నాయకులు నరేష్,రాజేష్,పవన్,మధు,శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 772 కేసుల పరిష్కారం

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి**

**సంగారెడ్డి టౌన్, నవంబరు 12, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శశిధర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శశిధర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఎంవిటిపి 36 కేసులు, సివిల్ కేసులు 47, క్రిమినల్ కాంపౌండింగ్ కేసులు 618, 13ఎన్ఎన్1 యాక్టు కేసు 1, బ్యాంక్ రికవరీ కేసులు 66, ఎల్ఏటిపి కేసులు 6 పరిష్కారం అయినట్లు పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 772 కేసులు పరిష్కారం కాగా 14లక్షల రూపాయలను రికవరీ అయినట్టు ప్రకటించారు. లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు, న్యాయవాదులు సుదర్శన్, రాజు, చౌహాన్, హన్మంత్‌రావు, లక్ష్మణ్, శాలిని, ఎక్సైజ్ కోర్టు జడ్జి తేజస్వీ తదితరులు పాల్గొన్నారు.

## షీ-టీంపై అదనపు ఎస్పీ అవగాహన

**సంగారెడ్డి టౌన్, నవంబరు 12, ప్రభాతవార్త:** పట్టణంలోని మైనారిటీ రెసిడెన్సియల్ కళాశాలలో శనివారం అదనపు ఎస్పీ ఉష విశ్వనాథ్ షీ-టీంపై విద్యార్థినులకదు అవగాహన కల్పించారు. షీ-టీం ఇంచార్జ్ కోటేశ్వర్‌ఆవు, రమేష్, సంతోషిలు 100 డయల్, సైబర్ క్రైమ్, హెల్ప్ లైన్, 1930లపై అవగాహన కల్పించారు. తమ ఫోన్‌లో అనవసర లింక్‌లపై క్లిక్ చేయరాని సూచించారు. ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని వివరించారు. వాట్స్‌ప్, ట్విటర్, ఫేస్‌బుక్, హ్యాకింగ్ గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాలలో విద్యను అర్జిస్తున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఫోటోరైటప్: ఎస్ఆర్‌డి 2: స్వదేశానికి తిరిగి వచ్చిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం నాయకులు

## స్వదేశానికి తిరిగి వచ్చిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు అభినందనలు



స్వదేశానికి తిరిగి వచ్చిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 12, ప్రభాతవార్త:** లండన్‌లో జరిగిన ప్రపంచ పర్యాటక వేదికలో పాల్గొని స్వదేశానికి తిరిగి వచ్చిన ఎక్సైజ్, క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ కు పుష్పగుచ్ఛంతో అభినందనాలు తెలిపిన టిజివో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి వైద్యనాథ్, విద్యార్థి నాయకులు పండుగ భానుతేజ, సుమార్, మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె రషీద్ తదితరులు ఉన్నారు.

**ఉత్సాహంగా బీవీఎస్ హిప్‌హాప్ వేడుక**

13న ముంబయిలో,19వ తేదీన గౌహతిలో వేడుక జరుగుతుంది. ఈ వారాంతంలో నగరం కొత్త రకమైన రాయల్టీకి ఆతిథ్యం ఇచ్చింది. భారతదేశంలోని హిప్ హాప్ రాజులు నగరంలో బ్రీజర్ వివిడ్ షఫుల్ (బీవీఎస్) బ్లాక్ పార్టీ వేదికపైకి వచ్చాయి. ప్రముఖ నటుడు విజయ్‌దేవర కొండ హాజరై భారతీయ హిప్ హాప్ ఆర్టిస్ట్ బ్రోదావీ, హిప్‌హాప్ స్టార్ సంచలనాలు సీధే మౌత్, హనుమాన్‌కైండ్, డీజే కాన్-ఐఓకే వేదికపైకి రావడంతో పవర్ ప్యాక్ ప్రదర్శనలు జరిగాయి. బెస్ఆఫ్ దిస్ట్రీట్స్ థీమ్‌ను పురస్కరించుకుని బ్రీజర్ వివిడ్ షఫుల్ ఆరవ సీజన్ హైదరాబాద్‌లో హై-ఆక్టేన్ హిప్‌హాప్ ఈ వెంట్‌ల స్ట్రింగ్‌ను ప్రారంభించింది.

# రాజీయే రాజమార్గం

## సౌమ్య, ప్రియాంక

**-జాతీయ లోక్ అదాలత్‌లో 560 కేసులు పరిష్కారం**

**గజ్వేల్, నవంబర్ 12 (ప్రభాతవార్త):** రాజీయే రాజమార్గం అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.సౌమ్య, ప్రిన్సిపల్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.ప్రియాంకలు తెలిపారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని స్థానిక మున్సిఫ్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్ అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్‌లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని, క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవద్దన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కారమవుతాయని చెప్పారు. పోలీసు, రవాణా, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయసుధ, ఏజిపి అశోక్‌రెడ్డి, న్యాయవాదులు, వివిధ బ్యాంకు మేనేజర్లు, సమాజ సేవకులు దేశబోయిని నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



లోక్ అదాలత్ కార్యక్రమంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సౌమ్య



మోడీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జిల్లా కార్యదర్శి బద్దిపడిగ జైపాల్‌రెడ్డి

## హర్షించాల్సిందిపోయి విమర్శించడం సిగ్గుచేటు

**-బిజెపి నేత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి**

**హుస్నాబాద్,నవంబరు12,ప్రభాతవార్త**

రైతుల శ్రేయస్సు కోసం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న కార్యక్రమాన్ని టిఆర్ఎస్,సిపిఐ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకోవాలని నిరసన కార్యక్రమాలు చేపట్టడం సిగ్గుచేటని బిజెపి నేత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి మండిపడ్డారు.శనివారం రోజున బిజెపి హుస్నాబాద్ పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మెదక్ టూ ఎల్కతుర్తి జాతీయ రహదారితో పాటు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పనులు ప్రారంభించిన నేపథ్యంలో సంబరాలు నిర్వహించుకోగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీతో పాటు మెదక్ టూ ఎల్కతుర్తి జాతీయ రహదారుల పనులను ప్రారంభించడం పట్ల బిజెపి నాయకులు హర ం వ్యక్తం చేశారు.రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాన్ని చూసి హర్షం వ్యక్తం చేయాలి ్సన నాయకులు విమరి ్శంచడం సిగ్గుచేటన్నారు.మెదక్ టూ ఎల్కతుర్తి జాతీయ రహదారి పనులు పూర్తయితే హుస్నాబాద్ మరింత అభివృద్ధి చెందు తుందని,ఈ హైవే కోస ం కృషి చేసిన బండి సంజయ్‌తో పాటు ప్రధాని మోడీల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, మాద్యరబోయిన వేణుయాదవ్,కోమటి స్వర్ణలత,జిల్లా అధికార ప్రతినిధి గుత్తికొండ విద్యాసాగర్,పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు,మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్,బిజెవైఎం రాష్ట్ర నాయకులు బొమ్మగాని సతీష్,గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్,బిజెవైఎం ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్,బిజెవైఎం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బొప్పిశెట్టి భీమేశ్వర్,పోలోజు రాజేందర్,నాయకులు కొత్తపల్లి అశోక్,జనగామ వేణుగోపాల్‌రావు, వంగర మల్లేశం,అక్కు శ్రీనివాస్,గుగులోతు రాజునాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**మహ్మదాపూర్‌లో...**

హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో శనివారం రోజున దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం పార్టీ నాయకులు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చ సిద్దిపేట జిల్లా కార్యదర్శి బద్దిపడిగ జైపాల్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తోట సమ్మయ్యలు హాజరై మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకూడదని ప్రధాని మోడీ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీతో పాటు జాతీయ రహదారి పనులకు శంకుస్థాపన చేయడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో మహ్మదాపూర్ వార్డు సభ్యులు పిట్టల రాజు,హమాలి సంఘం అధ్యక్షుడు ఎం సంపత్,వెంకటయ్య రమేష్,మంద మోహన్‌రెడ్డి,రాధారపు రమేష్,సమ్మయ్య,హరీష్,కనుకయ్య, సది,సాయి, రవి,సమ్మరాజు,గౌరయ్య,శ్రీనాథ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్‌లోకి చేరిన యువనాయకులు



పెద్దలోడి గ్రామంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో టీఆర్ఎస్‌లోకి చేరిన యువనాయకులు

**మునిపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెద్దలోడి గ్రామానికి చెందిన వివిధ పార్టీల యవకులు, టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శనివారం నాడు వట్‌పల్లి మండలం పోతుల బొగుడలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో చేరారు. అనంతరం పార్టీలో చేరిన యువనకులకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో చేరారు. అనంతరం పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై వారి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నాయన్నారు. అలాగే అందోల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తాను చేస్తున్న అభివృద్ధిని చూసి పాడిలలో చేరుతున్నట్టు వివరించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే మునుపెననడూ లేనివిధంగా అందోల్ నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందనీ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని పలు పార్టీలవారు ఆకర్షితులై తమకుతామే తెరాస పార్టీలో చేరుతున్నారనీ రాబోయే రోజుల్లో అందోల్ ఒక రోల్ మాడల్ కాబోతుందనీ వారన్నారు. ఈ కార్యమంలో తెరాస రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, మండల పార్టీ అధ్యక్షులు వారణాసి సతీష్ కుమార్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ విజయ్‌కుమార్, రైతుబంధు గ్రామ అధ్యక్షులు నరేష్, నాయకులు మ్యాతరి రాజు, సుధాకర్, ప్రేమ నందు, దావీద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాకు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు

**సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 12 ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నారాయణపేట జిల్లాకు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయడం పై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం సీఎం కేసీఆర్ ను ప్రగతి భవన్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి వెంట నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, ఇంద్రకరుణ్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి లు ఉన్నారు.

## విభజన హామీలు అమలు చేయని అసమర్థ ప్రధాని మోడీ

**-సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్**

**హుస్నాబాద్,నవంబరు12,ప్రభాతవార్త**

విభజన హామీలు అమలు చేయని అసమర్థ ప్రధాని నరేంద్ర మోడీ అని సిపిఐ పార్టీ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజులు అన్నారు.శనివారం రోజున అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ,టిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో మోడీ రామగుండం పర్యటనను నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ,ప్లకార్డులతో నిరసన తెలిపారు.ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రంపై చిన్నచూపు చూస్తూ కేంద్రం నుండి రావాల్సిన నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.నిధులు తీసుకు రావడంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు,ఎంపిలు,మంత్రులు విఫలమయ్యారన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఉన్న బయ్యారం స్టీల్ ప్లాంట్,గిరిజన యూనివర్సిటీ, నవోదయ విద్యాలయాలు లాంటివి రాష్ట్రానికి కేటాయించ కపోవడంపై రాష్ట్రంలో ఎంతటి ప్రేమ ఉందో అర్థమౌతుందన్నారు. రాబోయో రోజుల్లో కేంద్రంలో బిజెపిని గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయ న్నారు. దేశంలో బ్రిటీష్ కాలంలో సాధించుకున్న 44కార్మిక చట్టాలను కాలరాసి,తెలంగాణ కు నీతి అయోగ్ సూచించిన 24వేల కోట్లు మంజూరు చేయకుండా నియంతలా వ్యవహరిస్తున్న మోడీ ఏమిచ్చారని తెలంగాణకు వస్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మాలోతు బీల్‌నాయక్, మండల సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు బొమ్మగాని రాజేశంతో పాటు ఆయాగ్రామాల సర్పంచ్‌లు టిఆర్ఎస్,సిపిఐ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృత్తి విద్య కోర్సుల ద్వార అధిక ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న కళాశాల కరస్పాండెంట్ వేముల గణేష్

**హుస్నాబాద్,నవంబరు12,ప్రభాతవార్త**

వృత్తి విద్య కోర్సుల ద్వార అధిక ఉపాధి అవకాశాలు ఉన్నాయని అపోలో కళాశాల కరస్పాండెంట్ వేముల గణేష్ అన్నారు.శనివారం రోజున పట్టణంలోని శ్రీ అపోలో వొకేషనల్ జూనియర్ కళాశాలలో కళాశాల డైరెక్టర్ వేముల అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళా కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని దాదాపు మూడు వందల మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన అభ్యర్థులకు కందుకూరి ఫౌండేషన్,విజయ బయోఫెర్టిలైజర్,ఆదిత్య బిర్లా లైఫ్ ఇనూ ్స రెన్స్,అంకాల పరమేశ్వరి బయోఫెర్టిలైజర్ ప్రతినిధులు హాజరై వారికి ఇంటర్వూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వేముల గణేష్ మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సుల ద్వార యువతకో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,అపోలో కళాశాలలో ప్రతీ సంవత్సరం జాబ్‌మోళా నిర్వహిస్తామని ,కరోనా దృశ్య గత మూడేళ్ల జాబ్‌మేళా నిర్వహించలేకపోయామన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరి ఫౌండేషన్ చైర్మెన్ కందుకూరి సతీష్,విజయ బయో ఫెర్టిలైజర్ టీం మేనేజర్ అరుణ్,ప్రభాకర్,ఆదిత్య బిర్లా లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వేజర్ శారధ,లత,అంకాల పరమేశ్వరి బయోఫర్టిలైజర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ సుమ,శ్రీజ,కమ్మికుంట వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్లా,అపోలో కళాశాల అధ్యాపక బృధం మమత, లింగాల ప్రవీణ్,నిత,సుజాత, రాజేంద్రప్రసాద్, అధ్యాపకేతర బృధం గుగులోతు శేఖర్,అరుణతో పాటు పాల్గొన్నారు.

## అల్లాదుర్గం కు డౌన్ పాయింట్ ఏర్పాటు చేయాలి

**అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం**

**అల్లాదుర్గం, నవంబర్ 12, ప్రభాతవార్త:** నేషనల్ హైవే 161 నాందేడ్ జాతీయ రహదారి అల్లాదుర్గం వద్ద డౌన్ పాయింట్ ఏర్పాటు చేయకుంటే రహదారి పులను నిర్మించిన కేఎన్ఆర్ ఆఫీసును ముట్టిడిస్తామని అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవ్గం సాధన సమితి అధ్యక్షులు కచరి బ్రహ్మం హెచ్చరించారు. కెఎన్ఆర్ సంస్థవారి నిర్లక్ష్యంతో సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గం వద్ద ఎక్కుదిగుటకు డౌన్ పాయింట్ ఏర్పాటు చేయకపోవడం ఏమిటని...? ఇతర వివిధ గ్రామాల వద్ద డౌన్ పాయింట్ ఏర్పాటు చేసి సబ్ డివిజన్ అయిన అల్లాదుర్గంకు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. నిత్యం మండల కేంద్రమైన అల్లాదుర్గంలో కు వివిధ పనుల నిమిత్తం వందలాది మంది ప్రజలు వస్తు పోతుంటారు. ఒక్కక్షణం అదమరిస్తే ఏడు కిలోమీటర్లు తిరిగి రావాల్సిన దుస్థితి పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్కిల్, కార్యాలయం ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఐసిడిఎస్ కార్యాలయాలు మండల పరిషత్, తాహసిల్దార్ లతోపాటు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఎందుకు ఇక్కడ డౌన్ పాయింట్ ఏర్పాటు చేయలేదు మంత్రులను కలిసి ఎన్నోసార్లు పలువురు ఫిర్యాదు చేసిన అనంతరం డౌన్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఈనెల 12వ తారీకున సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేసిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరించడం పట్ల పనుల ప్రారంభానికి పూనుకోలేదు. దీంతో మండలానికి వచ్చేపోయే ప్రయాణికులు వివిధ మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గరవుతున్నారు, కనుక సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలి లేనియెడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాము, అయినప్పటికి కూడా పనులు ప్రారంభించకపోతే కేఎన్ఆర్ లిమిటెడ్ ఆఫీసును వందలాది మందితో ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయులు రాజనీకాంత్, గోపాల్ నాయక్, బాబు, కిరణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## చందన లేపనుడికి సంకష్టహార పూజలు

**న్యాల్‌కల్, నవంబరు 12, ప్రభాతవార్త:** సంకష్టహర చవతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని రేజింతల్, హద్నూర్, చీకుర్తి గ్రామాల్లో స్వయంభూవుగా కొలువుదీరిన శ్రీ సిద్దివినాయక, శ్రీ వరసిద్ది వినాయక ఆలయంల్లో శనివారం భక్తుల కోలాహలం నెలకొంది. ఆయా ఆలయాల్లో ఉదయం విగ్రహాలకు అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించి రంగు రంగుపూలు, గరకతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రేజింతల్ ఆలయ పరిసరాల్లో పూలతో అందంగా ముస్తాబు చేశారు.



సాముహిక సత్యనారాయణస్వామి వ్రతాలు జరుపుకుంటున్న భక్తులు

## నాచగిరి క్షేత్రంలో భక్తుల సందడి

**వర్గల్, నవంబర్ 12 (ప్రభాతవార్త):** వర్గల్ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ నాచగిరి లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రం భక్తులతో సందడి నెలకొంది. కార్తీకమాసం మూడవ శనివారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు పెద్దమొత్తంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుపుకోగా మరికొందరు భక్తులు స్వామివారికి నిజాభిషేకం, నిత్య కళ్యాణము, గరుడ సేవలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్‌రెడ్డి తెలిపారు.

### గాయిత్రి మహామంత్ర పునశ్చరణ యజ్ఞం కరపత్రం ఆవిష్కరణ

**నర్సాపూర్,,నవంబర్ 12 .ప్రభాతవార్త:.** అక్షర లక్షల శ్రీ గాయిత్రి మహా మంత్ర పునశ్చరణ యజ్ఞం 2023 సంవత్సరం జనవరి 2 వ తేదీనుండి జనవరి 4 వ తేదీ వరకు రంగంపేట శ్రీ మధనానంద సరస్వతీ పీఠంలో నర్సాపూర్‌బ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు యజ్ఞం నిర్వాహకులు శాస్త్రుల మధుశ్రీశర్మ తెలిసారు. ఈ మేరకు నర్సాపూర్ బ్రాహ్మణ సంఘం అధ్ధర్యంలో ఈ యజ్ఞం కరపత్రాన్ని శ్రీశ్రీశ్రీమాదవానందస్వామి కరకమలములచే ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాస్త్రుల మధశ్రీశర్మ తో పాటు హరిప్రసాద్‌శర్మ, హరికృష్ణశర్మ, మాణిక్యశర్మలు తదితరులు పాల్గొన్నారు

### సిఐటియు మహాసభలను విజయవంతం చేయండి

**నర్సాపూర్,,నవంబర్ 12 .ప్రభాతవార్త:**

సిఐటియు రాష్ట్ర మహసభలను విజయవతంం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ అన్నారు ఈసందర్భంగా ఆమె నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 21, 22, 23 తేదీల్లో సిద్దిపేటలో సిఐటియు రాష్ట్ర మహసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తున్నారని అన్నారు.. ఈ సందర్భంగా మహసభల పోస్టర్‌ను పలువురి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు కదారి నాగరాజు, అఫీస్, చంద్రయ్య, మహేశ్, బిక్షపతి, ప్రబాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బాగుంటే దేశం బాగుంటుంది

**పటాన్‌చెరు నియోజకవర్గ బీజేపీ నాయకులు ఎడ్ల రమేష్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎడ్ల రమేష్

**రామచంద్రాపురం, నవంబర్ 12, ప్రభాతవార్త:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రామగుండంలో ఎరువుల పరిశ్రమనను జాతికి అంకితం చేసిన నేపథ్యంలో శనివారం సంగారెడ్డ జిల్లా రామచంద్రాపురంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీజేపీ నాయకులు, రైతే రాజు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులకు ప్రధాని మోడీ ప్రసంగాన్ని వీక్షించేందుకు ప్రత్యే ప్రొజెక్టర్‌ను ఏర్పాటుచేసి, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల రమేష్ మాట్లాడుతూ రైతులు బాగుంటే దేశం బాగుంటుందని, దేశ ప్రధాని మోడీ ఎరువుల కర్మాగారన్ని జాతికి అంకితం చేయడం రాష్ట్ర ప్రజలకు అదృష్టమని అన్నారు. దేశంలో కిసాన్ సున్మాన్ ద్వారా 11 కోట్ల మంది రైతులకు రెండు లక్షల కోట్లు నిధులు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. సబ్సిడీల ద్వారా ఎరువులు భారత ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. రైతులు, బడుగు, బలహీన వర్గాల రైతులను దృష్టిలో పెట్టుకుని రైతుబంధు వారికి కూడా ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి మోడీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో ఇతర నాయకులకు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లాలని చెప్పే, బీజేపీ వైపు మాట్లాడతున్నారా ప్రశ్నించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో రాచరికపు పాలన నడుస్తుందని చెప్పారు. ఇక్కడ తయారు చేసే ఎరువులు 50 శాతం రాష్ట్రానికి రావడంతో ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా ఇంఛార్జ్ జయశ్రీ, జిల్లా నాయకులు మహేందర్, బేజగం శ్రీనివాస్, కౌన్సిలర్ శంషాబాద్ రాజు, అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఆగారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య నాగరాజు, ఎడ్ల జనార్దన్, ఎడ్ల రాజ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీటలుగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయాలి

**ఝరాసంగం, నవంబర్ 12, ప్రభాతవార్త:** ఝరాసంగం మండల పరిధిలోని పొట్టిపల్లి, అల్గోల్, ఎల్గోయి రోడ్డు దారుణంగా బీటలుగా మారడంతో ఈ గ్రామాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వాహనదాలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ రోడ్లవలన పలు మార్లు ప్రమాధాలు కూడా జరుగుతున్నాయి. ఎన్నోసార్లు ధర్నాలు, పేపర్ ప్రకటనలు ఇచ్చిన గాని సంబంధిత అధికారులు స్పందించకపోవడం విడ్డురమని అన్నారు. అధికారులు ఈ గ్రామాలకు రోడ్లు మంజూరు అయ్యాయని చెప్పడమే తప్ప రోడ్డును వేయించకపోవడంతో ఈ గ్రామాలల రోడ్లపై ప్రయాణించే యువకులు, ఉద్యోగస్తులు,వాహనదారులు, బాటసారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొట్టిపల్లి రోడ్డుపై యువకులు, గ్రామ ప్రజలు నిరసన తెలియజేశారు. కావున ఇప్పటికైన సంబంధిత అధికారులు మొద్దునిద్రను విడనాడి ఈ రోడ్లు ఏర్పాటుకై ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే రోడ్లను వేయించాలని పొట్టిపల్లి, అల్గోల్, ఎల్గోయి గ్రామలకు చెందిన ప్రజలు, యువకులు, బాటసారులు, వాహనదారులు అధికారులకు కోరుతున్నారు. ఈ నిరసనలో యువకులు విద్యార్థి ఉద్యమ నాయకుడు మల్లేశ్, రాజ్ కుమార్, రవి, శ్రీనివాస్, మైనోద్దిన్, పులేందర్, సంజీవ్, కరీం, ముల్గి రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### రాజీమార్గమే రాజమార్గం..సీనియర్ సివిల్ జడ్జి రజిని

**మెగా జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడ్డ 755 కేసులు**

**వనపర్తి రాజీవ్‌చౌక్,నవంబర్ 12 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని జిల్లా ప్రదాన కోర్టు సముదాయంలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించడం జరిగింది. శనివారం ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజీవారి కేసులను రాకుదుర్చుకున్నారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ కేసులు ఉద్దేశపూర్వకంగా కాకపోయినప్పటికీ కోర్టుకు రావాల్సి ఉంటుందని అన్నారు. కావున ఇరువర్గాలు రాజీ కుదుర్చుకోవడం వలన మనశ్శాంతితో పాటు డబ్బు సమయం మిగులుతుందని తెలిపారు. ప్రధానంగా క్రిమినల్, సివిల్ కేసులు భూతగాదాలు, బ్యాంకు లోన్ డబ్బు, మోటారు యాక్సిడెంట్, కుటుంబ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు డ్రైవింగ్ లైసెన్సు, ఫైన్ వేయబడ్డా కేసులు రాజీ కాబడ్డాయని తెలిపారు. లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు 53, సివిల్ కేసులు 8, నేరం ఒపుకున్న కేసులు 678, మొత్తం రాజీపడ్డ కేసులు 755,"రపీ లిటిగేషన్ కేసులు 15 అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి రజిని, ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ అడిషనల్ జూనియర్స్ జానకి, లోక్‌అదాలత్ మెంబర్స్ ఉత్తరయ్య, జయలక్ష్మీ, దివ్య పాల్గొన్నారు.



పర్యవేక్షణ కార్డులను అందిస్తున్న కౌన్సిలర్ నరేందర్

## పర్యవేక్షణ కార్డులను అందజేసిన కౌన్సిలర్

**చేర్యాల, నవంబర్ 12, ప్రభాతవార్త :** చేర్యాల మున్సిపాలిటీ 5వ వార్డు బీడీకాలనిలోని 4వ అంగన్వాడీ సెంటర్‌లో కౌన్సిలర్ ఆడెపు నరేందర్ చేతుల మీదుగా బాలింతలకు గుడ్లు, బాలామృతం పంపిణి చేశారు. తెలంగాణ రాష్ట్రం తరుపున మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అదేశాల మేరకు పిల్లల పర్యవేక్షణ కార్డులను అందజేశారు. బిడ్డ పుట్టినప్పటి నుండి 5 సంవత్సరాల వరకు ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తు పెరుగుదల ఆరోగ్యంగా ఎదుగడంపై అవగాహన కలుగ జేయాలని కార్డులను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎన్‌డి పాల్గొని పిల్లల బాగోగులకు సంబంధించి తెలుసుకుని సిబ్బందికి పలు సూచనలందించారు. అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, కవిత, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ప్రతి ఊరిలో మత్స్య విప్లవం

**మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపారాణి**



చెరువు వద్ద కొబ్బరికాయ కొడుతున్న చైర్‌ప్సన్ స్వరూపారాణి

**చేర్యాల, నవంబర్ 12, ప్రభాతవార్త :** ప్రతి ఊరిలో మత్స్య విప్లవం రావాలని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చేపపిల్లలతో ముదిరాజ్‌లకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రభుత్వం అందించిన చేపపిల్లలను చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, ముదిరాజ్ సంఘం పెద్దలతో కలిసి మున్సిపల్ పరిధిలో ఉన్న చెరువుల్లో చేపపిల్లలను చెరువుల్లో వదిలారు. అనంతరం స్వరూపారాణి మాట్లాడుతూ చెరువులు, కుంటల్లో చెపల పెంపకానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి చేపపిల్లలను పంపిణి చేస్తుందని అన్నారు. చేపల పెంపకంతో ముదిరాజ్‌లకు చేతినిండ పని దొరుకుతుందని, టిఆర్ఎస్ ప్రభుత్వం కుల వృత్తులకు పూర్వవైభం తేవడంతో పాటు గ్రామాల్లోనే స్వయం ఉపాధి కల్పిస్తూ వలసలను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, సందుల సురేష్, కనకవ్వ యాదగిరి, ముదిరాజ్ కులస్థులు యాట యాదగిరి, చింతల రవి, యాట నాగయ్య, పుల్లన్నగారి బిక్షపతి, చింతల పర్శరాములు, చింతల కనకరాములు, సింగారపు రవి, పుల్లన్నగారి రాజు, యాట బిక్షపతి, చింతల మల్లేశ్, టిఆర్ఎస్ నాయకులు శివగారి అంజయ్య, ముస్త్యాల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక మాస దీపారాధన

**చిన్నకోడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త :** కార్తీక మాస దాపారాధనలో భాగంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో ఎంపిటిసి పానుగంటి శారదా రమేష్ అధ్వర్యంలో శుక్రవారం రాత్రి దీపారాధన మహోత్సం ఘనంగా నిర్వహించారు. ఈ దీపారాధన మహోత్సవం స్థానిక వీరభద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు వద్ద నిర్వహించగా మహిళలు ,యువతులు పెద్ద యెత్తున్న పాల్గొని దీపారాధన మహోత్సవాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అనంతరం ఎంపిటిసి పానుగంటి శారదా రమేష్ మాట్లాడుతూ మధ్యాహ్న వన భోజనాలు నిర్వహించామని కార్తీక మాసం అంటేనే శివునికి అత్య ంత ప్రీతికరమైన మాసమని తెలిపారు. ఈ మాసంలో దీపారాధన శివారాధన చేయడం వలన సమస్త శుభాలు కలుగుతాయన్నారు. అందరీ జీవితాల్లో కోటి వెలుగులు నింపేలా దీవించాలని పరమేశ్వరున్ని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రేమలత, స్వప్న, లక్ష్మీ, రజిత, వైష్ణవి, లహరి, స్వరూప, లలిత, మౌనిక, వాణి, శోభ పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ మహాసభలను విజయవంతం చేద్దాం

**బెజ్జంకి, నవంబరు 12, ప్రభాతవార్త :** ఈనెల 27,28,29వ తేదీల్లో యాదగిరిగుట్టలో నిర్వహించే తెలంగాణ ఏఐటీయూసి రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలన జిల్లా కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని స్థానిక మార్కెట్ యార్డులో ఏఐటీయూసి మహాసభ వాల్ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గానికి ప్రాతినిథ్యం వహిస్తూ 1929లో ఏర్పడిన మొట్ట మొదటి సంఘం ఏఐటీయూసి అన్నారు. కార్మికుల హక్కులు, సమస్యల సాధన కోసం నిరంతరం రాజీలేనీ పోరాటాలు చేస్తున్న ఘనత ఏఐటీయూకే దక్కుతుందన్నారు. సీపీఐ నాయకులు బోనగిరి రూపేష్, పందుగ పర్శరాములు, కుంభం రాములు, లచ్చయ్య, శ్రీధర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంకట చతుర్థి పూజలు

**గజ్వేల్, నవంబర్ 12 (ప్రభాతవార్త):** కార్తీకమాసం సంకట చతుర్థి పర్వదినం సందర్భంగా ప్రజ్ఞాపూర్‌లోని వినాయక దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహాగణపతి విగ్రహం ఏకశిల విగ్రహం అని, ఎంతో మహిమానిత్వం గల దేవాలయం అని, వినాయకుని పుట్టినరోజు సందర్భంగా మహాగణపతికి విశేష పూజలు నిర్వహించి మహిళామణుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంకట చతుర్థి రోజున మహిళా విభాగం కమిటీ ఏర్పాటుచేసి ప్రతినెలా సంకట చతుర్థి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వినాయక ఉత్సవ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతిరెడ్డి లింగారెడ్డి, కుర్రె సాయిరెడ్డి, మామిడి సురేష్‌గౌడ్, పొద్దుటూరి నరేందర్, విశ్రాంత ఉపాధ్యాయుడు మామిడి నర్సయ్యగౌడ్, కూర నాగరాజు, నరేష్, చంద సందీప్, నందాసు ఇందిర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిజర్ల పాఠశాలను సందర్శించిన జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి

**షాద్‌నగర్, నవంబర్ 12, (ప్రభాతవార్త) :** ఫరూక్‌నగర్ మండలం వెలిజర్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలను శనివారం ఫరూఖ్‌నగర్ మండల జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎంతో కలిసి పాఠశాల ఆవరణను పరిశీలించారు. అనంతరం పాఠశాల భవనం స్థితిగతులను హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కనీస అవ సరాల గురించి, బడిబయటి పిల్లల గురించి గ్రామపెద్దలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నారులు ఉన్నతం గా చదువుకుంటేనే దేశమైన, రాష్ట్రమైన బాగుంటుందని, ప్రతి ఒక్కరు కష్ట పడి చదివి ఉన్నతస్థానంలో నిలవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అధిక శాతం విద్యార్థులు పాఠశాలలకు హాజరు అయ్యేలా చూడాలని గ్రామ పెద్దలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వద్యాల లావణ్యఆశోక్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శివరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాంగరి నర్సింహా, రవి, మధుసూదన్‌రెడ్డి, శేఖర్, నర్సింహా, రఘు, ప్రభాకర్‌రెడ్డి, మోహిన్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.





టిఆర్ఎస్‌వి అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం



సీపీఐ అధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

# మోడీ పర్యటనను నిరసిస్తూ హోరెత్తిన నిరసనలు

## సీపీఎం, సీపీఐ నాయకుల ముందస్తు అరెస్టులు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణలో ప్రధాన మంత్రి మోడీ పర్యటనను నిరసిస్తూ నిరసనలు వ్యక్తం చేయాలని సీపీఐ, సీపీఎం పార్టీలు పిలుపునివ్వడంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తుగా అయా పార్టీల నాయకులను శనివారం అదుపులోకి తీసుకుని తదితర పోలీసు స్టేషన్లకు తరలించారు. అయా పార్టీల నాయకులను ఎక్కడిక్కడే అదుపులోకి తీసుకోవడం సరికాదని పోలీసులపై మండిపడ్డారు. తెలంగాణ ప్రాంతానికి ప్రధాని మోడీ ఏమి ఒరగబెట్టారని ప్రశ్నించారు. నరేంద్రమోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోడీ దిష్టిబొమ్మల దహనంతో పాటు ప్లకార్డులతో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. మోడీ పర్యటన అనంతరం అయా పార్టీల నాయకులను పోలీసులు విడుదల చేశారు. కాగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో సీపీఎం, సీపీఐ అధ్వర్యంలో మోడీ రాకను నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

### టిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో..

తెలంగాణలో ప్రధాని మోడీ పర్యటనను నిరసిస్తూ టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద నల్ల బ్యాడ్జీలు, జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మెడీ గో బ్యాక్, పీఎం డౌన్ డౌన్, బిజెపి హటావో దేశ్‌కి బచావో అంటూ నినాదాలు మార్మోగించారు. అనంతరం టిఆర్ఎస్‌వి జిల్లా అధ్య క్షులు మెరుగు మహేష్ మాట్లాడుతూ తెలంగాణ అభి వృద్ధికి అటంకాలు సృష్టిస్తూ, తెలంగాణ సమాజాన్ని విచ్ఛన్నం చేయడం కోసం కుట్రలు చేస్తున్న మోడీ ఈ ప్రాంతంలో పర్యటించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ఏర్పాటు సమయంలో నాటి కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను తుంగలో తొక్కిన మోడీకి తెలంగాణలో పర్యటించే హక్కు లేదన్నారు. తెలంగాణ ప్రాంతానికి మోడీ అడుగడుగున అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో టిఆర్ఎస్‌వి నాయకులు గరిపల్లి మహిపాల్‌గౌడ్, హేమంత్, రవి, రాజు, రమేష్, విజయ్, సతీష్ కిరణ్‌గౌడ్, మధు, శేఖర్ యాదవ్, బాలరాజు, రాకేష్, అనిల్, రాజశేఖర్‌రెడ్డి, రాజు, గోపి, అదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

### కొండపాకలో..

దేశ ప్రధాని రాష్ట్రానికి రావడాన్ని నిరసిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోడీకి వ్యతిరేకంగా వామపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ మండల పరిధిలోని వెలికట్ట చౌరస్తా వద్ద సీఐటీయూ, ప్రజా సంఘాల అధ్వర్యంలో ప్ల కార్డు తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు అమ్ముల బాల్‌నర్సయ్య తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కనకయ్య, కొమురయ్య, సత్తయ్య, యాదగిరి, నర్సయ్య, ఎల్లయ్య, కనకచారి పాల్గొన్నారు.

### మిరుదొడ్డిలో..

సిపిఎం, ఇతర ప్రజా సంఘాల అధ్వర్యంలో గో బ్యాక్ నరేంద్ర మోడీ అనే నిరసన కార్యక్రమాలు చేస్తారని మిరుదొడ్డి పోలీసులు అ పార్టీ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టుయైన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాల స్వామి, మద్దెల అంజయ్య తదితరులు ఉన్నారు.

### సీపీఐ అధ్వర్యంలో..

విభజన చట్ట హామీలను నెరవేర్చకుండా దేశ ప్రధాని మోడీ తెలంగాణ ప్రజలను మాయ మాటలతో మోసం చేస్తామంటే తెలంగాణ ప్రజలు ఊరుకోరని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జేరిపోతుల జనార్ధన్ అన్నారు. శనివారం రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునఃప్రారంబానికి వచ్చిన మోడీ పర్యటనను నిరసిస్తూ సీపీఐ పార్టీ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ కార్యాలయంలోఉన్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి త్రీ టౌన్‌కు తరలిం చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని అరోపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంగెం మధు, బెక్కంటి సంతప్, మహేష్, శ్రావణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### బెజ్జంకిలో..

మోడీ 8 యేండ్లలో అధికారంలో ఉండి చేసిన అభివృద్ధి శూన్యమని సీపీఐ సీపీఎం పార్టీ నాయకులు ప్రశ్నించారు. శనివారం మోడీ తెలంగాణ పర్యటనకు వ్యతిరేకంగా అ పార్టీల అధ్వర్యంలో మోడీ గో బ్యాక్ అంటూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మోడీ సర్కారు తెలంగాణ ప్రాంతానికి ఒరగబెట్టిందేమిలేదన్నారు. విభజన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో బోనగిరి రూపేష్, తప్పారపు శ్రీనివాస్, దొంతరవేణి మహేష్, రొడ్డ చరణ్, సంతప్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబీకులకు పరామర్శ

**బెజ్జంకి, నవంబర్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పలు కారణలతో ఇటీవల మృతి చెందిన భద్రయ్య, తిరుపతిరెడ్డిల కుటుంబాలను శనివారం బిజెపి రాష్ట్ర నాయకులు దరువు ఎల్లన్న మండల పార్టీ అధ్యక్షులు దోనె అశోక్‌తో కలిసి పరామర్శించి ఓదార్చారు. అలాగే ప్రమాద వశాత్తు ద్విచక్ర వాహనం ప్రమాదంలో గాయపడిన బిజెపి యువమోర్చా నాయకులు అన్నల్‌దాస్ రామకృష్ణను పరామర్శించి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయన వెంట శ్రీనివాస్, బాపురెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, శంకర్, వెంకటేశం, భాస్కర్‌రెడ్డి, రవికుమార్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.్యం

## పేదల వ్యతిరేకి మోడీ

**కొమురవెల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త:** నిరుపేదల బతుకులకు వ్యతిరేకంగా ప్రధాని మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మండిపడ్డారు. శనివారం తెలంగాణలో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా సీపీఎం నాయకుల అరెస్టును నిరసిస్తూ మోడీ దిష్టి బొమ్మను మండల కేం ద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు తెలంగాణ ప్రాంతానికి దేశ ప్రజలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. తెలంగాణలో బిజెపి అటలు సాగవని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తే దేశ ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ తాడూరి రవీందర్, నాయకులు నక్కల యాదవరెడ్డి, సనాది భాస్కర్ అత్తిని శారద, రవి, తాడూరి ప్రశాంత్, బిక్షపతి, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం





సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జయశ్రీ

## ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్12 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని టీఎంఆర్ఎస్ మెదక్ బాలికల పాఠశాలలో భారత మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. జయశ్రీ అధ్యక్షతన ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి జమ్లా నాయక్ పాల్గొని మైనారిటీ విద్యార్థులను ఉద్దేశించి తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ పిల్లల ఉన్నత భవిష్యత్తు కోసం విద్యతో పాటు సకల సౌకర్యాలను కల్పించిందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు విన్నవించారు. ప్రిన్సిపాల్ జయశ్రీ విద్యార్థుల తల్లిదండ్రులకు, పిల్లలకు బాల్య వివాహ నిర్మూలన గురించి, బాలిక విద్య ప్రాముఖ్యత గురించి అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక గీతాలు, నృత్యాలు ప్రదర్శించారు. గెలుపొందిన వారికి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి బహుమతులు ప్రధానం చేశారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కొల్చారం, నవంబర్12 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబీకుల కథనం ప్రకారం సంగాయిపేట గ్రామానికి చెందిన ఫయ్యూంకు (34) ఈ నెల 10వ తేదీన దుంపలకుంట్ల వద్ద మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున ఫయ్యూం మృతి చెందాడు. ఈ సంఘటనతో సంగాయిపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## అత్యవసర సమయంలో మహిళకు రాజు రక్తదానం

**కొల్చారం, నవంబర్12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట గ్రామానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దర్జి రాజు అత్యవసర సమయంలో ఎప్పుడు సంప్రదించినా ఆశా వర్కర్లకు అందుబాటులో ఉంటూ అత్యవర పరిస్థితుల్లో రక్తదానం చేస్తూ, ఇతరులతో చేయిస్తూ సమయానికి అందిస్తున్నారని పోతంశెట్టిపల్లి ఆశా వర్కర్ సౌందర్య శనివారం తెలిపారు. రక్తదాత సుఖీభవ అని, అత్యవసర సమయంలో అందుబాటులో ఉంటూ రక్తదానం చేస్తూ, ఇతరులతో చేయిస్తున్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దర్జి రాజుకు అభినందనలు తెలిపారు.

## గుండెపోటుతో బిజెపి మండల అధ్యక్షుడు మృతి

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 12, ప్రభాతవార్త:** గుండెపోటుకు గురై రామాయంపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గట్టగారి శివరాములు (36) శనివారం తెల్లవారు జామున మృత్యువాత పడ్డారు. కాట్రాయాల కు చెందిన శివరాములు గత 10 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉంటూ ప్రస్తుతం మండల శాఖ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కాగా శనివారం తెల్లవారుజామున సుమారు 2.40 గంటల సమయంలో గుండె పోటుకు గురైన ఆయన మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. దీంతో కాట్రియాల గ్రామంతో పాటు రామాయంపేట మండల వ్యాప్తంగా విషాధచాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్థులు, బంధువులు తరలివచ్చి కన్నీరు, మున్నీరుగా విలపించారు. అలాగే బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి శివరా ములు మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలలో పాల్గొన్నారు. శివరాములు పార్టీ సిద్దాంతాల కోసం ఎంతో నిక్కచ్చిగా పనిచేసే నిఖార్సైన కార్యకర్త అని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని, పార్టీ కోసం ఆయన ఎంతో శ్రమించారని ఈసందర్భంగా వారు గుర్తుచేసు కున్నారు. శివరాములు కుటుంబానికి పార్టీ పక్షాన అండగా ఉంటామని వారు తెలిపారు.

## ఆర్థిక సంఘం ఖాతాలు తెరిచి నెలలు గడిచినా పైసా ఇవ్వని కేంద్రం

**-రాష్ట్ర అభివృద్ధికి మొండిచేయి చూపిస్తున్న మోడి**

**-జగదేవ్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్**

**జగదేవ్‌పూర్, నవంబర్ 12 (ప్రభాతవార్త):** గ్రామపంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం నిధుల జమకై బ్యాంకు ఖాతాలు తెరిచి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకు కేంద్ర ప్రభుత్వం పైసా ఇవ్వలేదని జగదేవ్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధికి నేరుగా నిధులు విడుదల చేస్తామని చెప్పిన మోడి ప్రభుత్వం ఎనిమిది నెలలు గడిచినా చిల్లి గవ్వ ఇవ్వకపోవడంతో పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీకి సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఉమ్మడి బ్యాంకు ఖాతా తెరిస్తే వెంటనే కేంద్ర ప్రభుత్వ నిధులు ఖాతాలో జమ అవుతాయని నరేంద్ర మోడి చెప్పిన మాటలు ఉత్తదేనా అని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన గ్రామాల అభివృద్ధికి నిధులను రాష్ట్ర ఖజానాలో నేరుగా జమచేసేదని, రాష్ట్ర నుండి పంచాయతీలకు నిధులు వేగంగా బదిలీ అయ్యి త్రాగునీటి అవసరాల కొరకు, పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామ అభివృద్ధికి ఉపయోగించేవారమని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పంచా యతీలకు నేరుగా ఇస్తామని చెప్పి ఎనిమిది నెలలు గడిచినా చిల్లి గవ్వ ఇవ్వకపోవడంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై నరేంద్రమోడికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని అన్నారు. రాష్ట్ర నిధులతో గ్రామాల అభివృద్ధి జరుగుతుండగా కేంద్రం నిధులు ఇవ్వకపోవడంతో కనీసం సపాయి కార్మికులకు వేతనాలు చెల్లించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో గ్రామపంచాయతీలు ఉన్నాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడకుండా 15వ ఆర్థిక సంఘం నిధులు వెంటనే గ్రామపంచాయతీల ఖాతాలలో జమ చేయాలని కోరారు. లేనిపక్షంలో మండల వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.





విలేకరులతో మాట్లాడుతున్న నరేష్



ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

## రైతుల సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

**-ఎంపిపి పాండుగౌడ్**

**మర్కుక్, నవంబర్ 12 (ప్రభాతవార్త):** రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యం అని, రైతులు పండించిన ప్రతి గింజను గిట్టుబాటుధర కల్పిస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎంపిపి పాండుగౌడ్, డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని దామరకుంటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలుకేంద్రాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి రైతులు గిట్టుబాటుధర పొందాలని సూచించారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల వద్ద ధాన్యం ఆరబెట్టి ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బి-గ్రేడ్ ధాన్యానికి రూ.2040 పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్‌లు గాయత్రిబాల్‌నర్సయ్య, స్వరూపమల్లేశం, నర్సింలు, ఏఎంసి డైరెక్టర్ పత్తి బాబు, ఉప సర్పంచ్ అంజయ్య, టిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్, వార్డు సభ్యులు, నాయకులు, రైతులు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, నవంబర్ 12 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన చాకలి శంకరయ్య అనారోగ్యం కారణంగా శనివారం ఉదయం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు వార్డు సభ్యులు గణేష్, నాయకులు చాకలి సంతోష్, బాయికాడి వెంకటేష్, పరమేశ్, ఎల్లం, చంద్రం, నర్సింలు ఉన్నారు.

## జాతీయ రహదారి భూసేకరణ పనులు నిలిపివేయాలి



ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న బాధితులు

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 12, ప్రభాతవార్త:** మెదక్ నుండి రామాయంపేట మీదుగా ఎల్కతుర్తి వరకు నూతన నిర్మాణం చేపడుతున్న జాతీయ రహదారి నిర్మాణంలో బాగంగా భూసేకరణ పనులు నిలిపివేయాలని సీఎం రాజకీయ సలహాదారుడు, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డికి రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న బాధితులు శనివారం నాడు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఈ రహదారి వల్ల చాలా వరకు పేదలకు సంబంధించిన విలువైన భూములు ప్లాట్లు, ఇండ్లు, వ్యవసాయ పొలాలు కోల్పోయి భారీ నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి వల్ల పట్టణానికి ఎలాంటి ఉపయోగం లేకపోవడంతో పాటు స్థానిక ప్రజలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. కావున వేరేవిధంగా ఆలోచన చేసి తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇదివరకు ఉన్న రహదారిని వెడల్పు చేసి దాని ద్వారానే రోడ్డు కొనసాగిస్తే అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. ఒకవేళ అదే మార్గంలో రహదారి నిర్మిస్తే ఎంతోమంది భూములు కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని వారు ఎమ్మెల్సీని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్, బాధితులు పుట్టి అక్షయ్‌కుమార్, దోమకొండ యాదగిరి, ఎర్రం నాగరాజు, మోత్కు అశోక్, కరెంట్ గణేశ్, కాముని నాగరాజు, సారుగు బాగయ్య, యాదగిరితోపాటుపలువురు ఉన్నారు.

## ఉపాధ్యాయుడిని పరామర్శించిన రమేశ్‌నాయక్

**నర్సాపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు రాంచందర్ రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈవిషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు లకావత్ రమేశ్‌నాయక్ శనివారం ఆసుపత్రికి వెళ్ళి చికిత్స పొందుతున్న ఉపాధ్యాయుడు రాంచందర్ ను పరామర్శించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రమేశ్‌నాయక్ తన వంతు సహాయంగా పదివేల ఆర్థిక సహాయం బాధితుడికి అందజేశారు. ఆపదలో ఉన్నవారికి రమేశ్‌నాయక్ తనవంతు సహాయం అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఆయన వెంట గిరిజన సంఘం నియోజకవర్గ అద్యక్షులు శివాజీ నాయక్, రాము తదితరులున్నారు.

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Smt. AZARI RENUKA W/o Sri. AZARI SRINU,** aged about 26 years, Occ: House wife, R/o. H.No.9-130, BD Colony, Gajwel Mandal, Siddipet District, Telangana State, has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. AZARI RENUKA** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot No.53, admeasuring 154 Sq.yds., in forming part of Survey Nos.264, 265, 267, Situated at Kyasaram Village, Gajwel Mandal, Siddipet District, Regn. Sub-Dist: Gajwel, Regn. Dist: Medak at Sangareddy, Gajwel-Pragnapur Municipality, M.P.P. Gajwel, Z.P.P. Siddipet, Telangana State and bounded by: North: Plot No.52, South: Plot No.54, East: Plot No.41, West: 30' Wide Road.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**



జాతీయ రహదారిపై నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు

## ప్రధాని మోదీ పర్యటనను నిరసిస్తూ టిఆర్ఎస్ నిరసన

**పటాన్‌చెరువు, నవంబరు 12, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోది ప్రజాస్వామ్యాని ఖూని చేస్తున్నారని ఆరోపిస్తూ టిఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గూడెం విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో సాగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ పట్ల ప్రధాన మంత్రి సవతితల్లి ప్రేమ కనబరుస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలను డబ్బులు వెదజల్లి కూల్చే యత్నం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో గుణపాఠం చెప్పడం తథ్యమన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెరాజ్ ఖాన్,యువజన విభాగం అధ్యక్షులు శ్యామ్ సుందర్‌రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో కార్తీక పూజలు



భక్తులకు అన్నదానం చేస్తున్న కార్పోరేటర్ చంద్రారెడ్డి

**జిన్నారం, నవంబరు 12, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం కార్తీక మాసాన్ని పురష్కరించుకుని శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ వి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సాగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) అందచేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఆలయంలో ప్రతి శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వినతి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, నాయకులు ధర్మారెడ్డి, పెంటారెడ్డి, కార్మిక నాయకులు వరప్రసాద్‌రెడ్డి, వెంకటయ్య, అశోక్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉత్తీర్ణత దృవపత్రాలు అందుకోండి

**-కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్**

**న్యాల్‌కల్, నవంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అర్జించి ఇంటర్మీడియట్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉత్తీర్ణత దృవపత్రాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 14వ తారీఖు నుంచి విద్యార్థులు కళాశాలకు చేరుకుని పాస్ పత్రాలను అందుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## ట్రెజరి, అకౌంట్స్ గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ ట్రెజరి, అకౌంట్స్ గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్లు అధ్యక్షకార్యదర్శులు శనివారం నాడొక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా ఎస్ఎం శాబొద్దీన్, కార్యదర్శులుగా పి శ్రీనివాస్, కోశాధికారిగా ప్రభాకర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఈ ఎన్నికల్లో సంఘం సభ్యులు సతీష్ కుమార్, కరుణాకర్‌రెడ్డి, డిపిఓలు కవితకుమారి, బాలరాజు, చిన్న సాయిలు, కేంద్ర సంఘం సభ్యులు కృష్ణయ్య, నరసింహా చారి, తదితరులు పాల్గొన్నారు.

## లోక్అదాలత్‌లో సత్వరమే కేసుల పరిష్కారం

**మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ అనిత**




లోక్అదాలత్‌లో కేసుల పరిష్కారం చేస్తున్న అనిత

**నర్సాపూర్,,నవంబర్ 12, ప్రభాతవార్త:** లోక్అదాలత్ లో సత్వరమే కేసుల పరిష్కారం అయ్యి న్యాయం లభిస్తుందని జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ అనిత పేర్కొన్నారు. శనివారం జాతీయ లోక్అదాలత్ ను పురస్కరించుకొని జిల్లా న్యాయసేవా అధికారిక సంస్థ మెదక్ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ నర్సాపూర్ అధ్వర్యంలో లోక్అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ అనిత హాజరయ్యారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షణికావేశంలో చిన్నచిన్న తగాదాలు చేసుకొని ఒకరిపై మరొకరు కేసులు పెట్టుకొని కోర్టు చుట్టు తిరిగుతారని అన్నారు. దీంతో సమయాన్ని వృధా చేసుకోవడం అవుతుందన్నారు. ఈమేరకు కక్షిదారులు మీ విలువైన సమయం వృధా చేసుకోకుండా ప్రేమాబిమానాలతో ,శాంతియుతంగా, రాజీ కుదుర్చుకొని ఎన్నో సంవత్సరాలుగా ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి ఈ లోక్అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. కక్షిదారులు ఈ లోక్అదాలత్ ను సద్వినియోగం చేసుకొని కేసులను రాజీకుదుర్చుకోవాలని తెలిపారు కోర్టు ప్రభుత్వ న్యాయవాది రాఘవేందర్, ఏజిపి సత్యనారాయణ. బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ అంజిరెడ్డి, సీనియర్ న్యాయవాది జాఫర్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, ఖాజామోయినొద్దీన్, కె.శ్రీనివాస్. ఎస్ఐ గంగరాజు., న్యాయవాదులు కోర్టు సిబ్బంది, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి అంశాన్ని కవర్‌చేసే కోర్సు సెలబ్రిటీ-వెడ్డింగ్ ఫొటోగ్రఫీకోర్సు

తదుపరి తరమ ఫోటో గ్రాఫర్‌లను రూపొందించడానికి ప్రత్యేక కోర్సు డిజైనర్స్‌క్లాస్ మొదటి-ఆఫ్ -ఏ-రకమైన డిజిటల్ డిజైన్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫారమ్,సెలబ్రిటీ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ జోసెప్ రాధిక్‌ను వెడ్డింగ్‌ను వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కోర్సుకోసం ఆన్‌బోర్డు చేసింది. క్లయింట్ల అంచనాలను అర్థం చేసుకోవడం నుంచి టూ ల్స్ టెక్నిక్‌లు, క్రియేటివ్ ప్రాసెస్‌లతో సహా నాణ్యమైన సేవను అందించడం వరకు వెడ్డింగ్ ఫోటోగ్రఫీలోని ప్రతి అంశాన్ని ఈ కోర్సు కవర్ చేస్తుంది.

# ముగిసిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

## -విజేత జట్టకు బహుమతులు అందజేసిన డిఎస్‌పి

**జహీరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణ శివారులోని రంజోల్ గ్రామంలో గత నాలుగు రోజులుగా జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలుశనివారతో ముగిసాయి. తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలల జోనల్ 8వ రాష్ట్ర స్థాయి ఆటలు కొనసాగిన విషయం పాఠకులకు విధితమే. పోటీల ముగింపును పురష్కరించుకుని జహీరాబాద్ డిఎస్‌పి రఘు పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడా జట్టకు బహుమతులు అందచేశారు. ఈ సంద ర్భంగా డిఎస్‌పి రఘు మాట్లాడుతూ ఆటపోటీల్లో గెలుపోటములు సహజమని, ఓడిన క్రీడాకరులు వచ్చే పోటీల్లో గెలుపుకోవం కృషి చేయాలని సూచించారు. పోటీల్లో గెలిచిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలని సూచించా రు. ఆర్‌సిఓ భీమయ్య మాట్లాడుతూ ఒలంపిక్స్‌లో పథకాలు సాధించడమే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాలల నోడల్ అధికారి శేషుకుమారి, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందచేస్తున్న డిఎస్‌పి రఘు



ఆలయ ప్రతిష్టాపనకు ఆహ్వానిస్తూ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందచేస్తున్న ఆలయ కమిటి బాధ్యుల దృశ్యం

## ఆలయ నిర్మాణానికి సహకారం చేస్తా : ఎమ్మెల్యే

**పటాన్‌చెరువు, నవంబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని జంగంపేటలో శ్రీ రేణుకా ఎల్లమ్మ మాత ఆలయ నిర్మాణానికి పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సాహకారం అందిస్తానని హామి చేశారని ఆలయ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. ఈ నెల 19న ఆలయ నిరాన్మణానికి నిర్వహించే కార్యక్రమానికి హాజరుకావాలంటే కమిటి బాధ్యులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి శనివారం ఆహ్వాన ప్రతికను అందచేశారు. జంగంపేట నుంచి రుణుకాఎల్లమ్మ ఆలయం వరకు విద్యుత్ స్థంభాల ఏర్పాటుకు వినతిచేయడం స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని కమిటి బాధ్యులు తెలిపారు. ఆలయ ద్వారానికి (తలుపులకు) 1లక్ష, ధ్వజస్థంబానికి 4లక్షలు, ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించే దేద పండితులకు 2లక్షలు అందించేదుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. కార్యక్రమంలో జంగంపేట శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటి బాధ్యులు, గ్రామ సర్పంచ్ జే వెంకటయ్య, ఎంపిటిసి సభ్యులు వెంకటేశ్ గౌడ్, ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు సిద్దునూరి శంకర్, నర్సారెడ్డి, మల్లారెడ్డి, సిహెచ్ దుర్గేశ్ యాదవ్,జే ఈశ్వరయ్య, జే మహేష్, వల్లకాటి నర్సింలు, శ్రీనివాస్‌లు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీ ఉపాధ్యాయలుకు బేసిక్‌పే వర్తింపజేయాలి



కేజీబీవీ ఉపాధ్యాయలతో మాట్లాడుతున్న టీఎస్‌యుటిఎఫ్ జిల్లా నాయకులు

**మునిపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త:** కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ఓలు ఉపాధ్యాయులు మిగతా సిబ్బంది అందరికి కొత్త పిఆర్సి ప్రకారం బేసిక్ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ శనివారం టీఎస్‌యుటిఎఫ్ జిల్లా నాయకులు కేజీబీవి తాటిపల్లి పాఠశాలను సందర్శించించారు. ఈ సందర్బంగా టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిల్ మాట్లాడుతూ కేజీబీవీలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి చేసిక్‌పే వర్తింపజేయాలని మహిళా టీచర్లకు వర్తిస్తున్న 27 లీవ్స్ ఇవ్వాలని ప్రతి కేజీబీవీకి వార్డన్ పోస్ట్ ఇవ్వాలని, ఆప్షనల్ హాలీడేస్, రెండవ శనివారాలు సెలవుగా పరిగణించాలని ఉపాధ్యాయుల పట్ల అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్స్ సాధనకోసం అవసరమైతే ఛలో అసెంబ్లీ నిర్వహిస్తామని కేజీబీవీలో పనిచేసే ఉపాధ్యాయులందరూ ఐక్యతగా ఉద్యమ పిలుపును అందుకొని జయప్రదం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి సాయి తేజ, నాయకులు ఏం విజయనంద్, కే శంకర్, బాలురాజ్, పాఠశాల ఎస్ఓ కవిత, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. సమస్యల పరిష్కార కోసం రాబోయే కాలంలో ఛలో అసెంబ్లీ నిర్వహిస్తామన్నారు.

## జలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు,అన్నదానం




శ్రీజలాంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు తదితరులు

**నర్సాపూర్, నవంబర్ 12 .ప్రభాతవార్త:** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోకార్తీక మాసం శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

**నర్సాపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఅయ్యప్పదేవాలయ నిర్మాణ పనులను శనివారం నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్ పరిశీలించారు.ఈ సందర్బంగా పనులను పరిశీలించి ఆలయ నిర్మాణ పనుల వివరాలు అయ్యప్పస్వాములను అడిగి తెలుసుకున్నారు. ఈ దేవాలయ నిర్మాణ పనులను నాణ్యతగా ఉండే విదంగా చేయాలని సూచించారు. కాగా ఈ అయ్యప్ప దేవాలయ నిర్మాణాల పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. ఈ ఆలయ నిర్మాణ పనులపై ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్ తో పాటు ఈ అయ్యప్ప దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు అశోక్‌గౌడ్ , అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అనసూయ అశోక్‌గౌడ్



నూతనంగా ఎన్నికైన టీబేస్ కార్యవర్గాన్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## టీబేస్ కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** జహీరాబాద్ డివిజన్ టీబేస్ నూతన కమిటి బాధ్యులను జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీబేస్ బాధ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో టీబేస్ డివిజన్‌క కమిటి అధ్యక్షులుగా తుకారామ్ చవాన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి హన్మంతు పవార్, డివిజన్ గౌరవ అధ్యక్షులు హీరురాథోడ్, కమిటి బాధ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్బంగా కమిటి బాధ్యులు సైతం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీబేసన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరామ్ రాథోడ్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చవాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవి సింగ్ రాథోడ్, హీరా లాల్ చవాన్, జిల్లా నాయకులు టోగు జాదవ్, నర్సింగ్ పవార్, లాల్‌సింగ్, సర్వయర్, సిఆర్పిఇ వేణు కుమార్ రాథోడ్, ధల్‌సింగ్ రాథోడ్, శంకర్ చవాన్, కిషన్ బానోత్ వెంకటేష్ బానోత్, మధు చవాన్, టిఆర్ఎస్ అధ్యక్షులు హుగ్గెల్లి రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన లోక్ అదాలత్-46లక్షల రికవరీ

**-సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ**

**జహీరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** పట్టణంలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పలు కేసులను రాజీ మార్గంలో కుదుర్చుకున్నారని సీనియర్ సివిల్ జడ్జి కె సూరి కృష్ణ పేర్కొన్నారు. సివిల్ విభాగంలో 2, క్రిమినల్ విభాగంలో 36, 41 బ్యాంక్ పిఎల్సీ, 3 ఎక్సైజ్, 10 అడ్మిషన్ కేసులు పరిష్కారం అయినట్లు వివరించారు. 45లక్షల 84వేల 430 రూపాయలు వసూలు అయినట్లు సూరికృష్ణ పేర్కొన్నారు.

## 38 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు : ఎమ్మెల్యే



సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త:** పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో 38 మందికి 12లక్షల 987వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అందచేశారు. నియోజకవర్గంలోని జహీరాబాద్, ఝరాసంగం, మొగుడంపల్లి, కోహీర్ మండలాలకు చెందిన 38 మంది అనారోగ్యానికి గురికావడంతో కార్పోరేట్ ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్స అందుకునేందుకు గాను ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు యాదవ్, రాములు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు పాటిల్, ఎస్సీఎస్టీ విజిలెన్స్ సభ్యులు బంటు రామకృష్ణ,పట్టణ అధ్యక్షులు మోహియోద్దీన్, నాయకులు ఇజ్రాయిల్ బాబీ,మిథున్ రాజ్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు




నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

**నర్సాపూర్, నవంబర్ 12 .ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని ఎల్లంకి ఇంటర్ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాలల అధ్వర్యంలో శనివారం ప్రెషర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ సంగారెడ్డి ప్రధాన రోడ్డులోని ఆనంద్‌గార్డెన్‌లో ఎల్లంకి విధ్యా సంస్థల కరస్పాండెంట్ అశోక్‌కుమార్ అధ్వర్యంలో విద్యార్థిని విధ్యార్థులు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా ఈ ప్రెషర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్బంగా విధ్యార్తిని విధ్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా పలువురిని ఆకట్టుకున్నాయి. ఇందులో బాగంగా విధ్యార్థిని విధ్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈసందర్బంగా ఎల్లంకి విధ్యాసంస్థల కరస్పాండెంట్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ విధ్యార్థులు చదువుపై శ్రద్దవహించాలన్నారు. క్రమశిక్షణతో మెలిగి పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరును తీసుకురావాలని అశోక్‌కుమార్‌సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి విధ్యా సంస్థల కరస్పాండెంట్ అశోక్‌కుమార్ తో పాటు డిగ్రీకళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ సందీప్‌కుమార్, జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు దస్తగిరి, అనిల్, సోమలింగం, జానీ, హరిప్రసాద్, సుబ్రమణ్యం, సాయి, యాదగిరి, భూమేశ్, లావణ్య, నవ్య, మణి, జ్యోతి, చైతన్య, స్వతంత్ర విధ్యార్థిని, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్న బిజెపి

**-టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి**

**వర్గల్, నవంబర్ 12 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కక్ష కట్టిన ప్రధాని నరేంద్రమోడి రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని వర్గల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి విమర్శించారు. శనివారం జెడ్‌పిటిసి బాలుయాదవ్, ఎంపిపి లతారమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డిలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎప్పుడో ప్రారంభించిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని తానే ఏర్పాటు చేసినట్లు బిల్డప్ ఇవ్వడంతో పాటు జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించడం సిగ్గుచేటన్నారు. ముఖ్యంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు కేటాయించకుండా సమస్యలు సృష్టించడంతో పాటు అభివృద్ధిని అడ్డుకుంటున్న బిజెపిని ప్రజలు విశ్వసించరని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో జరిగిన పరాభవం నుండి ఆ పార్టీ ఇంకా తేరుకోలేదని, ప్రధాని మోడి ఇక్కడ ప్రజలను నమ్మించడానికి తెలంగాణ పర్యటన జరిపినట్లు తెలిపారు. ఎన్ని కుట్రలు చేసినా బిజెపి ఆశలు నెరవేరబోవని, మరో 20 ఏళ్ళ పాటు రాష్ట్రంలో టిఆర్ఎస్‌కు తిరుగులేదని వివరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నాగరాజు, నేతలు మహిపాల్‌రెడ్డి, జయరాములుగౌడ్, భాస్కర్‌గౌడ్, పడిగె రాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల భవనానికి భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

**సిర్గాపూర్, నవంబర్ 12 ప్రభాతవార్త:** విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం కద్పల్‌లో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.90 లక్షలతో నిర్మించనున్న పాఠశాల భవనానికి భూమి పూజ చేశారు. ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి,సర్పంచ్ సంజీవరెడ్డి,ఎంపీటీసీ రమేష్ పాల్గొన్నారు.

## వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**నారాయణఖేడ్, నవంబర్ 12 ప్రభాతవార్త:** ఖేడ్ పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ కాలనీ లైన్లో నూతనంగా కంటి ఆసుపత్రిని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. శనివారం ఆసుపత్రిలో నిర్వహిం చిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కంటి ఆసుపత్రి సిబ్బంది, ఖేడ్ మున్సిపల్ చైర్మన్ రుబినా బేగం నజీబ్, వైస్ చైర్మన్ అహీర్ పరశురాం పాల్గొన్నారు.

## గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**నారాయణఖేడ్, నవంబర్ 12 ప్రభాతవార్త:** గిరిజనులు వలసలు వెళ్లకుండా ప్రభుత్వం వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐఎస్ఎస్ డివిజన్ నాయకులు ఇసాక్, సంఘ నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఇసాక్ తదితరులు మాట్లాడుతూ గిరిజ నులు చెరకు నరికేరిదుకు ఆయా ప్రాంతాలకు వలసలు వెళ్లడంతో విద్యార్థుల చదువుకు నష్టం జరుగుతుందని వారన్నారు. తల్లిదండ్రులతో పాటు పిల్లలు కుటుంబ సమేతంగా వలసలు వెళ్లడంతో విద్యార్థులు చదువుకోలేక చదువులు మానివేయాల్సి పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం వలసల నివారణకు గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని వారు సూచించారు. విద్యార్థి సంఘాల నాయకులు రాజు,ఆకాష్, సాయి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఉర్సు ఉత్సవాలు

**మనూర్, నవంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో గత రెండు రోజుల నుంచి కొనసాగుతున్న దర్గా ఉర్సు ఉత్సవాలు శనివారంతో ఘనంగా ముగిసాయి. ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు చేరుకుని దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్గాకు గంధాల ఊరేగింపు, దర్గాలో ఖవాలి కార్యక్రమాలతో దర్గా ప్రాంతం భక్తులతో రెండు రోజులు కోలాహలంగా మారింది. ఉత్సవాల ముగింపును పురష్కరించుకుని దర్గాకు చేరుకున్న భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## జోరుగా..హుషారుగా ఫ్రెషర్స్ డే

**పటాన్‌చెరువు, నవంబరు 12, ప్రభాతవార్త:** గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు విభాగాల వారిగా శనివారం ఫ్రెషర్స్ డేని జోరుగా, ఉషారుగా ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. కళాశాలలో చేరిన నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాంప్ వాక్, ఆట పాటలు ఆడుతూ పాడుతూ నిర్వహిస్తూ స్వాగతం పలికారు. పాత, కొత్త విద్యార్థుల కేరింతలతో గీతం ప్రాంగణం మార్మోగింది. సంప్రదాయ దస్తువులతో చేసిన కూచిపూడి, భరతనాట్యం అందిరిని అలరించిందని చెప్పవచ్చు. పసందైన విందుతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమం గీఉతతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఆధ్వర్యంలో కొనసాగింది.

## కేతకీ ఆలయ ఆవరణలో అయ్యప్ప పడిపూజలు

**ఝరాసంగం, నవంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుదీరి నిత్య పూజలు అందుకుంటూ దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలో అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో ఘనంగా కొనసాగాయి. పడిపూజ కార్యక్రమంలో భాగంగా మెట్టపూజను ఘనంగా నిర్వహించారు. మండలంతో పాటు పరిసర మండలాల నుంచి అయ్యప్ప భక్తులు పూజా కార్యక్రమాలకు చేరుకుని పాజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములకు ఆలయ ఆవరణలో బిక్షను ఆలయ సిబ్బంది రాయుడు ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నీలా వెంకటేశం, కమిటి బాధ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు

**పటాన్‌చెరువు, నవంబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని రామేశ్వరబండలోని దర్గాలో కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాల్లో పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఉర్సు ఉత్సవాలు ఒక ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరువు కార్పోరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మాజీ ఎంపిపి అధ్యక్షులు యాదగిరి యాదవ్, మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రవీంద్రలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**సిద్దిపేట రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని రవీంద్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కటి విద్య బోధన చేశారు. పాఠశాల ప్రిన్సిపల్‌గా ఈ.హరికిషన్, డీఈఓగా తిరుమల రాజ్, ఎం ఈఓగా శివాని, హెచ్ఎంగా వేణు, కిషోర్, కరస్పాండెంట్‌గా వైష్ణవి, ఉపాధ్యాయులుగా మణిప్రసన్న, దీపిక, అంజన, భార్గవి, సాయికుమార్ తదితరులు వ్యవహరించారు. తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులగా వ్యహరించి చక్కటి విద్య బోధన చేసిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

### గుప్పెడు బాదములతో మధుమేహాన్ని నివారించవచ్చు

ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 14వతేదీని అంతర్జాతీయ మధు మేహ దినోత్సవాన్ని ఈ వ్యాధి పట్ల అవగాహన మెరుగుపరచ డానికి జరుపుతుంటారు. ఈ సందర్భంగా ఫిట్‌నెస్ అండ్ సెలబ్రి టీ ఇన్‌స్ట్రక్టర్ యాస్మిన్ కరాచీవాలా మాట్లాడుతూ అనారోగ్యవం తమైన జీవనశైలి కారణంగా మధుమేహం లాంటి సమస్యలు వస్తాయన్నారు. సరికాని ఆహారపు అలవాట్లు, ఇతర కారణాలు కూడా మధుమేహానికి కారణమవుతాయన్నారు. అనారోగ్యకర మైన స్నాక్స్ స్థానంలో ఆరోగ్యవంతమైన బాదములు లాంటి స్నాక్స్‌ను ఎంచుకోవడం మంచిదన్నారు. బాదములు మీ స్నాక్స్ లేదంటే వర్కవుట్ అనంతరం భోజనాలను రుచికరంగా మారు స్తాయన్నారు. మీ ఆకలిని ఇది పూరించడం మాత్రమే కాదు క్ర మం తప్పకుండా బాదములను తినడం వల్ల మజిల్ నిర్వహిం చడమూ సాధ్యమవుతుందన్నారు.